RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 239 | ఆగస్టు 21, 2025 | వెల : రూ.3-00

వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు లి. వరంగల్ ఎన్నికలు పాలకవర్గ సభ్యుని పదవి కొరకు ఓపెన్ క్యాటగిరి తేది:21 ఆగస్టు 2025

## వరంగల్ అర్బన్ కో - ఆపరేటివ్ బ్యాంకు లి., వరంగల్. ఎన్నికలు

## పాలక వర్గ సభ్యుని పదవి కొరకు: ఓపెన్ క్యాటగిరి

తేది : 21-08-2025, సమయం : ఉ॥8.00గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు

పోలింగ్ కేంద్రం స్థలం : A.V.V జూనియర్ కాలేజి, మట్టెవాడ

ప్రవేశ సంఖ్య / కేటాయించబడిన చిహ్నం — అభ్యర్థి పేరు




3091 — ఎర్రబెల్లి ప్రదీప్‌రావు






3664 — ఐనవోలు వెంకట సత్యమోహన్






2101 — కూరపాటి చంద్రమౌళి






636 — చకిలం ఉపేందర్






1873 — జగన్నాథం తోట






9561 — పత్తి కృష్ణ కృష్ణ రెడ్డి



ప్రవేశ సంఖ్య / కేటాయించబడిన చిహ్నం — అభ్యర్థి పేరు




8422 — మొహమ్మద్ సర్వర్ అహ్మద్ పాషా






7099 — వేణుగోపాల్ మందాడ







26 — వోడ్నాల సదానందం






5860 — బానోత్ సీతామహాలక్ష్మి







6383 — మంద స్వప్న






6801 — నీలం మల్లేశం





మీ అమూల్యమైన ఓటు
ఎర్రబెల్లి ప్రదీప్ అన్న గారి ప్యానల్ వేసి గెలిపించగలరు

ఇట్లు : పూదరి అజయ్ గౌడ్ TEAM EPR

RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 239 | ఆగస్టు 21, 2025 | వెల : రూ.3-00



నిబంధనలకు విరుద్ధంగా డీజే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

4లో..

# ప్రభుత్వ ఆఫీసుల ప్రక్షాళన



- న్యూ టెక్నాలజీతో ప్రపంచంతో పోటీపడే విధంగా రూపకల్పన
- "ప్రజాపాలన ప్రగతి బాట" సభలో సీఎం రేవంత్ రెడ్డి
- సబ్ రిజిస్ట్రార్ భవన సముదాయాలకు శంకుస్థాపన



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంతో పోటీ పడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు రూపుదిద్దుకోవాలని చెప్పారు. గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సమీపంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ భవనంతో పాటు సమీకృత సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయాలకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భవన సముదాయాల నిర్మాణ సామగ్రిని పరిశీలిం చారు. అనంతరం 'ప్రజా పాలన - ప్రగతి బాట' సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల ప్రక్షాళన, మూసీ పునరుజ్జీవం, మధ్య తరగతి ప్రజలకు రాజీవ్ స్వగృహ గృహ నిర్మాణం, నైట్ ఎకానమీని పెంచుతూ విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి సంబంధించిన ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో పెద్ద పెద్ద ఐటీ కంపెనీలున్నా ప్రభుత్వ కార్యాలయాలు సరిగా లేవు. ఏటా 15 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చే స్టాంపులు - రిజిస్ట్రేషన్ శాఖకు ప్రజలు కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుతున్న వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వస్తే వారిని ఏదో తప్పు చేసిన దోషుల్లా చూసే పరిస్థితి ఉంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, సదుపాయాలు లేక దారుణంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు చేస్తున్నారు. ఈ కార్యాలయాల్లో వసతులు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయమే కాకుండా గౌరవం కూడా పెరుగుతుంది. ప్రపంచంతో మిగతా 2వ పేజీలో..

# సేవావాది ఎర్రబెల్లి ప్రదీప్ రావు



- ఆయన హయాంలో అగ్రగామిగా వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు
- కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా ఎర్రబెల్లిని గెలిపిద్దాం
- ఖాతాదారులకు పూదరి అజయ్ గౌడ్ పిలుపు

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

నేడు (గురువారం) జరిగే వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు ఎన్నికలలో బ్యాంక్ చైర్మన్ గా సేవావాది ఎర్రబెల్లి ప్రదీప్ రావును గెలిపించుకోవాలని ఖాతా దారులను పూదరి అజయ్ గౌడ్ కోరారు. బుధవారం ఖాతాదారులకు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు వృద్ధి కోసం ఎర్రబెల్లి ప్రదీప్ రావు చేసిన కృషి గురించి వివరించారు. ప్రదీప్ రావు ప్యానల్ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని ఈ సందర్భంగా అజయ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. తాను చేపట్టే పదవికి వన్నె తెచ్చే విధంగా నిత్యం కర్తవ్య దీక్షతో పనిచేసే నాయకుడు ప్రదీప్ రావు అని వెల్లడించారు.

## వంచనగిరిలో వైభవంగా పోచమ్మ బోనాలు

- పోచమ్మ తల్లికి బోనం సమర్పించిన మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్, వరంగల్:**



అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తన స్వగ్రామమైన వంచనగిరిలో పోచమ్మ దేవాలయంలో అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డప్పు దరువుల మధ్య గ్రామ ప్రజలతో కలసి వచ్చి అమ్మవారికి తన స్వహస్తాలతో బోనాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను వైభవాన్ని బోనాలు జగద్వితం చేశాయని తెలిపారు. ప్రకృతిని తల్లిగా భావిస్తూ బోనాలతో అమ్మవార్లకు పండుగ చేసే ఆచారం దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తుందని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలి

**వేద న్యూస్, ముస్తాబద్:**




రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని,పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని ఆదేశించారు. గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ వారు రూపొందించిన మిగతా 2వ పేజీలో..

## యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి



- సీఐ మచ్చ శివకుమార్

**వేద న్యూస్, హన్మకొండ:**

యువత మాదకద్రవ్యాల మహమ్మారి బారిన పడకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్ అన్నారు. ఆల్ ఫోర్స్ జూనియర్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన సమస్యలు, వాటి వల్ల కలిగే అని అనార్థాలు దాని పర్యవసనాలు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ తోటి ఫ్రెండ్స్ గాని లేదా ఇతర వ్యక్తులు కానీ డ్రగ్స్ బారిన పడితే వెంటనే వారి తల్లిదండ్రులకు గాని లేదా సంబంధిత టీచర్లకు గానీ మరియు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యార్థులందరూ దేశభక్తి, సామాజిక బాధ్యత కలిగి ఉండి ఎవరైనా డ్రగ్స్ అమ్ముతున్న, కొనుక్కుంటున్న లేదా తాగుతున్నరని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మన ప్రాంతం, మన ఊరు, మన పట్టణం, మన రాష్ట్రం డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఉండేటట్టు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. వరంగల్ కమిషనరేట్ ని డ్రగ్స్ ఫ్రీ సిటిగా చేయడంలో విద్యార్థుల పాత్ర ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు,హనుమకొండ పోలీస్ ఏఎస్ఐ సర్వేశం, బ్లూకోల్ట్స్ సిబ్బంది మోహన్ నాయక్, జోషి, కారుణ్య రవి లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వేద న్యూస్, వరంగల్ :**



ఉపాధ్యాయులు బోధన పద్ధతిని మార్చుకొని విద్యార్థులకు మెరుగైన విద్య బోధించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం వరంగల్ నగరంలోని సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. సుందరయ్య నగర్ జెడ్ పి ఎస్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల విద్యార్థుల ఎఫ్ ఆర్ సి హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థుల తెలుగు ఇంగ్లీష్ హిందీ భాషల పఠన సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులు సక్రమంగా చదవకపోవడంపై సంబంధిత ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బోధన పద్ధతులను మార్చుకోవాలని, అందుకుగాను ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో వసతులు, విద్యార్థుల ఆహార మెను, వంటగదిని పరిశీలించారు. రోజువారి మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. విద్యార్థుల నుండి భోజనం నాణ్యత పై ఫీడ్బ్యాక్ తీసుకొని వారికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కగా అమలు చేయాలన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని, అందరూ విద్యార్థులు యూనిఫామ్ ధరించి పాఠశాలకు వచ్చేలా చూడాలని ప్రధానోపాధ్యాయుడిని ఆదేశించారు. అధికారులచే నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదైనా లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న రెండు గదుల మరమ్మతులకు చర్యలు చేపట్టాలని డీఈఓ ను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య పరీక్షలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# ఆదాయాన్ని పెంపొందించే యూనిట్లపై దృష్టి సారించండి

**- కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వేద న్యూస్, వరంగల్ :**

పట్టణ సమాఖ్యలు ఆదాయాన్ని పెంపొందించే యూనిట్ ల ఏర్పాటు పై దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. బుధవారం నగర పరిధిలోని భీమారం లోని కమ్యూనిటీ రిసోర్స్ సెంటర్ లో మెప్మా ఆధ్వర్యం లో నిర్వహించిన రుద్రమ దేవి టి ఎల్ ఎఫ్ నెల వారి సమావేశానికి కమిషనర్ హాజరై సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ సమాఖ్య లు రెగ్యులర్ గా సమావేశాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు పొదుపులు సక్రమంగా నిర్వహించాలని లోన్లకు సంబంధించి రీ పేమెంట్లు గడువులోగా చెల్లించాలని లావా దేవీలకు చెందిన బుక్స్ ను ఎప్పటికపుడు అప్ డేట్ చేయాలని నగరంలో 13 టిఎల్ఎఫ్ యూనిట్లు ఉన్నాయని ఆదాయాన్ని పెంపొందించే విధంగా ప్రతి టిఎల్ఎఫ్ ఒక పెద్ద యూనిట్ ను ఏర్పాటు చేయాలని గతంలో తాను కాగజ్ నగర్ లో అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహించే క్రమం లో సమాఖ్య లు 150 మంది కూర్చునే విధం గా సౌకర్యవంతం గా ఉండే థియేటర్ ను నిర్మించారని గుర్తు చేసిన కమిషనర్ నగరం లో చాలా ఫంక్షన్ హాల్ లు ఉన్నాయని అందుకు అనుగుణం గా ఈవెంట్ మేనేజ్మెంట్ ను ప్లాన్ చేస్తే లాభసాటిగా ఉంటుందని ఆ దిశగా సమాఖ్యలు ఆలోచించి ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం టి ఎల్ ఎఫ్ సభ్యురాళ్ళు కమిషనర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో



టి ఎం సి లు రమేష్ ,వెంకట్ రెడ్డి కమ్యూనిటీ ఆర్గనైజర్ లు సకినాల రమేష్ సునీల్ తో పాటు రుద్రమాదేవి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రజనీ ఆర్ పి లు ఓ బి లు తదితరులు పాల్గొన్నారు.

# దర్గా ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాం







**- కాజీపేట ఉర్సు దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా**

**వేద న్యూస్, కాజీపేట :**

వరంగల్ జిల్లాలో కాజీపేట రైల్వే జంక్షన్ కు రెండు కిలోమీటర్ల దూరంలో గల హజరత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా దేశ, విదేశస్తులను ఆకర్షించుచున్నది. ఈ ఉర్సు హిజ్రి క్యాలెండర్ ప్రకారం సఫర్ నెలలో వచ్చు 26, 27 తేదీలలో నిర్వహించబడును. 26 చందనోత్సవము (సందల్), 27న ఉర్సు షరీఫ్, 28 న బదావా జరుగునని దర్గా పీఠాధిపతి ఖుస్రుపాషా తెలిపారు. బుధవారం కాజీపేట దర్గా వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఖుస్రుపాషా మాట్లాడుతూ ఇస్లాం మత సంప్రదాయంలో మహా మహిమాన్వితులైన వారి దర్గాలకు మాత్రమే ఆకుపచ్చ రంగు వేస్తారని, కాజీపేటలోని సయ్యద్ అఫ్జల్ బియాబాని పేరిట వెలసిన దర్గా అని, అందువల్ల కాజీపేట దర్గా ప్రత్యేకతను సంతరించుకున్నదని అన్నారు. క్రీస్తు శకం 1795 సంవత్సరంలో కాజీపేట వాస్తవ్యుడైన సయ్యద్ గులాం మొహియుద్దీన్ దంపతులకు హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని జన్మించిరి. ఈయన తన జీవితకాలంలో ప్రదర్శించిన మహిమలు, బాధితుల పట్ల చూపిన దయ వలన ఎందరో సుఖ జీవనం గడపగలిగిరి. క్రీస్తు శకం 1856 సంవత్సరం సఫర్ 26వ తేదీన హజరత్ భగవంతుడిలో లీనమైన దినము దర్గాను నిర్మించి ఉర్సు ఉత్సవాలు ఆరంభించినారన్నారు. కాజీపేట ఉర్సుగా నేటికి కొనసాగడం గమనార్హం అన్నారు. ఉర్సు షరీఫ్ ఉత్సవాలలో అధిక మంది భక్తులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా కాజీపేట దర్గా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశామని, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ సహకారంతో ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం, రోడ్లు, ట్రాఫిక్, డ్రైనేజీలు, శానిటేషన్, వైద్యం, ఉండేందుకు బస, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, మూడు రోజుల ప్రధాన ఉత్సవాలకు దేశ, విదేశాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు రానున్నారని మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు దర్గాను సందర్శిస్తారని తెలిపారు.

# కరీమాబాద్ లో వెంటాడుతున్న పాముల భయం

**వేద న్యూస్, కరీమాబాద్:**



గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ పరిధిలోని కరీమాబాద్ ప్రాంతంలో విష సర్పాల బెడద ఎక్కువ అయ్యింది. ప్రతి రోజు చుట్టూ ప్రక్కల ప్రాంతంలోని ఎవరొక్కరి ఇంట్లో పాములు కనిపిస్తూనే ఉన్నాయి. దీంతో స్థానికులు భయందోళనకు గురికాకతప్పడం లేదు. బుధవారం కరీమాబాద్ లోని ఓ వ్యక్తి ఇంట్లో ఓ పాము చొరబడి దాదాపు 2 గంటల పాటు అందరినీ భయభ్రాంతులకు గురిచేసింది. స్నేక్ క్యాచర్స్ వచ్చి ఆ పాము పట్టుకు వెళ్లే వరకు స్థానికులలో భయం పోలేదు.

# ప్రభుత్వ ఆఫీసుల ప్రక్షాళన

పోటీ పడే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ కార్యాలయాలు రూపుదిద్దుకోవాలన్నారు. గచ్చిబౌలిలో 3 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వచ్చే రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. కార్యాలయాలాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి గంటల కొద్ది నిరీక్షించే పనిలేకుండా టైమ్ స్లాట్ ప్రకారం పనులు ప్రజలకు పనులు పూర్తి కావాలి అన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అపర్ణ గ్రూప్ 30 కోట్ల రూపాయలు వెచ్చించి ఈ కార్యాలయం నిర్మాణానికి ముందుకు రావడం పట్ల సంస్థ ఎండీ ఉదయ్ కి మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. మిగతా కార్యాలయాలను కూడా ఇదే స్ఫూర్తితో మంత్రులు చొరవ తీసుకుని పూర్తయ్యేలా చూడాలని సూచించారు. వచ్చే పదేళ్లలో ప్రపంచమంతా హైదరాబాద్ నగరాన్ని చూడటానికి వచ్చే విధంగా తీర్చిదిద్దుతామని గత పాలకులు కొంత పరిమితితో కూడిన దృక్పథంతో ముందుకు వెళ్లారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం విశాల దృక్పథంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో అభివృద్ధిని అడ్డుకునే వారంతా శత్రువులే. అలాంటి వారిని నిలువరించాల్సిన బాధ్యత ప్రజలదే అన్నారు. గడిచిన కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఆగిపోయిన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లయ్యే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా రాష్ట్రం ఎదగాలని తెలంగాణ రైజింగ్ 2047 దార్శనికతతో ముందుకు వెళుతున్నామని అన్నారు. మూసీ ప్రక్షాళన, భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొంతమందికి ఇష్టం లేదు. ఒకనాడు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడితే అదెందుకు. కార్లు ఉన్న వారికోసమా అని అవహేళన చేశారు. హైదరాబాద్ నీటి సమస్యతో గతంలో ఖాళీ కుండల ప్రదర్శనలు కనిపించేవి. తాగునీటి సమస్య పరిష్కారానికి కృష్ణా నదీ జలాలను తరలించగా, అవి కూడా సరిపోకపోవడంతో, గోదావరి, మంజీరా జలాలను తరలించడం జరిగింది. హైదరాబాద్ అభివృద్ధికి చేయాల్సింది ఇంకా చాలా ఉంది. అందుకే మన టార్గెట్ బెంగుళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో కాదు. న్యూయార్క్, సింగపూర్, టోక్యో నగరాలతో పోటీ పడదలచుకున్నాం. అందుకు మనకు చేతనవుతుంది. మన దగ్గర సాంకేతిక నైపుణ్యం ఉంది అన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తలు పాటించాలి

https://policeportal.tspolice.gov.in పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవలని సూచించారు.గణేష్ చవితి సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా డీ.జే లు ఏర్పాటు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, డి.జే యజనులకు కౌన్సెలింగ్ నిర్వహించాలని అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు. వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు.వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని,ప్రజలు కూడా వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. అంతకుముందు గంబీరావుపేట, లింగన్నపేట గ్రామాల మధ్య వరద ప్రవాహం ఎక్కువ ఉండి రాకపోకలకు ఇబ్బంది తలెత్తగా స్థానిక ఎస్.ఐ రమాకాంత్ తో కలసి పరిశీలించి అటు వైపు ఎవరు పోకుండా ఇరువైపులా బారికేడ్లు, సూచిక బొడ్లు ఏర్పాటు చేయాలని,అవసరం మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎస్పీ వెంట ఎస్.ఐ గణేష్ ,సిబ్బంది ఉన్నారు.

## అగర్తల మైసమ్మ ఆలయానికి పూర్వ వైభవం

**- గంగపుత్రుల ఆధ్వర్యంలో పునః ప్రతిష్ట**

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

ఖిలా వరంగల్ మండలం పడమరకోట అగర్త సామ్రాజ్యంలో స్థాపించిన కట్ట మైసమ్మ ఆలయం శిథిలావస్థకు చేరుకుంది. గంగపుత్రుల ఆధ్వర్యంలో శ్రావణ మాసం పురస్కరించుకొని ఆలయాన్ని పునః ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గంగపుత్రుల నాయకులు మాట్లాడుతూ అగర్తల రాజ్యంలో నిత్యం పూజలు అందుకున్న మైసమ్మ ఆలయం అభివృద్ధికి నోచుకోక పోవడం అత్యంత బాధాకారం అన్నారు. ఆ కాలంలో రాజులూ యుద్దాలకు వెళ్లేముందు కట్ట మైసమ్మకు బలులు ఇచ్చే అన్నావాయితీ ఉందని ఇప్పటికీ చరిత్ర చెబుతుందని అన్నారు. ఖిలా వరంగల్ కోటలో ఇలాంటి పురాతణమైన శివాలయాలు, అమ్మవారి ఆలయాలు, ఎన్నో ఉన్నాయని వాటిని ప్రభుత్వం చొరవ తీసుకుని అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు భక్తులకు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కాకతీయుల కోట అభివృద్ధికి నోచుకోవడం లేదని పురావాస్తూ శాఖ శిధిలాస్థకు చేరిన ఆలయాలను గుర్తించి అభివృద్ధి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అనుమాస కుమారస్వామి, అనుమాస సత్యనారాయణ, గుడిబోయిన గణేష్, బైరి బాలరాజు, బైరి సతీష్, గుడిబోయిన రామకృష్ణ, బైరి సురేష్, తదితరుల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలి



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ నగరంలో గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా పాలు డివిజన్లలో వరద నీరు చేరి,నివాస ప్రాంతాలు నీటా మునిగాయని, ఈ ముప్పు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం చూపాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి నాగయ్య డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని, 32,40వ డివిజన్లలోని బీరన్నకుంట, నానమయతోట, డీకే నగర్, మల్లు స్వరాజ్యం నగర్, ఎన్ ఎన్ నగర్, బిఆర్ నగర్, తదితర ముంపు ప్రాంతాల్లో పర్యటించి సర్వే చేసారు. తాము సేకరించిన సర్వేలో ప్రజలు అనేక సమస్యలను వివరించారని , ప్రభుత్వం స్పందించి నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేసి ముంపు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. సీపీఎం పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికే నిరంతరం పోరాడుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలు సీపీఎం పార్టీ జిల్లా మరియు డివిజన్ నాయకులు, కార్యకర్తలు గుడిసె వసూలు పాల్గొన్నారు.

# వృద్ధాప్యం కారాదు శాపం

**- ఆగష్టు 21-జాతీయ వృద్ధుల దినోత్సవం**

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం మనిషి జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ.ఈ దశలో వారికి అనేక శారీరక మానసిక సమస్యలు ఉంటాయి. వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, వారి సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 21ని 'జాతీయ వృద్ధుల దినోత్సవం'గా ప్రకటించింది. 2007లో తల్లిదండ్రులు, పెద్దల పోషణకు సంక్షేమ చట్టం చేసింది. అమెరికా ,భారత్ మొదలగు దేశాలలో జాతీయ వృద్ధుల దినోత్సవం ఆగష్టు21న నిర్వహిస్తున్నారు. ప్రపంచంలో అధికదేశాలు ప్రపంచ వృద్ధుల దినోత్సవం ను అక్టోబర్ 1న నిర్వహిస్తున్నారు.జీవిత చక్రంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం సహజం.మానవులు ప్రతి దశలోనూ ఆనందంగా గడపాలని అభిలషిస్తారు. పుట్టి, పెరిగి, బాధ్యతలు మోస్తూ చివరి దశకు చేరుకుంటారు. వారసులకు ఓ బాట చూపించి.. మనవళ్లు, మనవరాళ్లతో కబుర్లు చెబుతూ కాలం గడిపే సమయం వృద్ధాప్యం.

మన మనసమాజం 60 ఏళ్ళ దాటినవారిని సీనియర్ సిటిజన్ల ముద్రవేసి వారిని పట్టించు కోవడంలేదు. వారిని పనికి మాలిన వాళ్ళలాగా చూస్తున్నారు. ముసలాళ్ళు ఒకబరువుఅనుకుంటున్నామ.. ఎంతో విలువైన అనుభవసారాన్ని కోల్పోతున్నాము. కానీ చాలా దేశాల్లో వృద్ధుల నుంచీ ఎన్నో రహస్యాలు తెలుసుకుంటున్నారు. జీవితంలో వారు గడించిన అనుభవాలను సేకరించి వారివారి రంగాలకు మెరుగులు దిద్దుకుంటున్నారు. భారతదేశంలో ప్రస్తుతం 60 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు 149 మిలియన్ల మంది ఉన్నారు, ఇది జనాభాలో 10.5శాతం ఉందని అంచనా.2050 నాటికి, ఈ సంఖ్య 347 మిలియన్లకు లేదా జనాభాలో 20.8శాతం కి పెరుగుతుందని అంచనా.ది హిందూ దిన పత్రిక రిపోర్ట్ ప్రకారం 2026 నాటికి వృద్ధుల సంఖ్య 173 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది,2025 సీనియర్ సిటిజన్ దినోత్సవం యొక్క థీమ్ " సమగ్ర భవిష్యత్తు కోసం వృద్ధుల స్వరాలను శక్తివంతం చేయడం "

ప్రతీ వృద్ధుని దగ్గర తాను పనిచేసిన రంగంలో విశేషమైన అనుభవజ్ఞానం ఉంటుంది. దాన్ని సేకరించే విభాగం ఒకటి రావాలి. నిజానికి దీనివల్ల వృద్ధులకు కూడా తమను సమాజం నిర్లక్ష్యం చేస్తోంది అనే భావన పోతుంది. మనకు దాని వల్ల వివిధరంగాలకు కావలసిన అనుభవజ్ఞానం వస్తుంది. ఈ విజ్ఞానం ఎన్ని కోట్ల రూపాయల పరిశోధనలు చేసినా దొరకదు. కేవలం వృద్ధుల దగ్గర మాత్రమే ఉంటుంది. వృద్ధాప్య దశలో ఉన్న తల్లిదండ్రుల సలహాలు చాలా మంది పిల్లలకు నచ్చవు. వారిని ఇంట్లో నిరుపయోగంగా ఉన్న ఒక వస్తువులా భావిస్తుంటారు. ఇది వృద్ధులకు శాపం లాంటిది. పిల్లలు తమను పలకరించాలని, తమతో కొంత సమయం గడపాలని వృద్ధులు కోరుకుంటారు. కానీ మారుతున్న కాలం, వేగవంతమైన జీవన విధానం వారిని తెరచాటుకు నెట్టేస్తున్నాయి. వారి త్యాగాలపై నిర్మించుకున్న జీవితాల్లో వారికే చోటు దొరకడం లేదు. ఊతకర్రల సాయంతో నడివీధుల్లోకి ఉన్న అభాగ్యులు ఎందరో..! ఒక్కపూట అన్నం పెట్టలేక, ఆలనా పాలన చూడలేక కొందరిని ఆశ్రమాల్లో వదిలేస్తున్నారు. వృద్ధాప్యం శరీరానికే గానీ మనస్సుకు కాదు. అరవై,దాటితేమనంవృద్ధులయ్యామనే ఆలోచన మన మనస్సులోకీ రానీయకుండా నిత్యం ఆరోగ్య సూత్రాలు పాటించాలి. ఉదయం నడక, తేలికపాటి వ్యాయామాలు చేయాలి. దైనందిన కార్యకలాపాలలో సమాజసేవను భాగంగా చేసుకోవాలి.నిత్యం హుషారుగా ఉండేదందుకు వ్యాయామంతో పాటు సంగీతం వినడం,మంచి పుస్తకాలు చదవడం చేయాలి.తమ పిల్లలు తమంత అయ్యారని గ్రహించాలి. వారికి ఆలోచించే శక్తి ఉందని గమనించాలి. వారికి స్వేచ్ఛ ఇవ్వాలి.పిల్లలు స్థిరపడ్డాక కొన్ని విషయాల్లో తలదూర్చ కూడదు. తమ మాటే చెల్లుబాటు కావాలన్న పట్టింపులు వదిలేయాలి. వారు దారి తప్పుతుంటే తగిన సూచనలు ఇవ్వాలి.పిల్లలు పెద్దలను పెద్దవారుగానే చూడాలిగానీ రోగులుగా చూడరాదు. ప్రభుత్వాలు వృద్ధులకు ఉపయుక్తంగా ఉండే సంస్కరణలు చేపట్టాలి. వృద్ధులకు ఉచిత వైద్యం,ఉచిత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలని. సూపర్ సీనియర్ సిటిజన్స్ కు గౌరవప్రదమైన జీవనం గడిపే అవకాశాలను కల్పించాలి. మనదేశంలో పలురాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలలో చాలామంది వృద్ధులు, వయోవృద్ధులే పాలకులుగా ఉన్నారు.కాబట్టి వారు వృద్ధుల సంక్షేమం కోసం పటిష్టమైన చర్యలు తీసుకుంటే బావుంటుంది. చెన్న మాధవుని రామరాజు సీనియర్ సిటిజన్ విశ్రాంత మండల అధికారి అన్నారు.

# రైతులకు యూరియా అందించాలి

- పంటలో నష్టం రాకుండా ప్రభుత్వం అందుకోవాలి - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్ డిమాండ్

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

రైతులకు యూరియా బస్తాలు దొరకగా నానా ఇబ్బందులు ఎదుర వుతున్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎరువులు, యూరియా బస్తాల కోట తగ్గించి రైతుల ను ఇబ్బందికి గురి చేస్తున్నారన్నారు. పండించిన పంటలను కొనడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నెలల తరబడి నిరీక్షించేలా చేస్తున్నారని, ఇప్పుడేమో ఎరువులు యూరియా కోసం వారల,నెలలు తరబడి వేచి చూస్తున్న రైతన్నల బాధలు అర్థం కావటం లేదని మండిపడ్డారు. రైతే రాజు అని చెప్పే నీతులు ఆచరణలో పెట్టడంలో ఈ ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయన్నారు. "అన్నం పెట్టే రైతును అనాధ చెయ్యద్దు" రైతే రాజు అని మాటలకు మరిమితం అవుతున్న ప్రభుత్వాల తీరు మార్చుకోవాలి. రైతున్నలకు మఖ్య పెట్టీ గదనెక్కి గాడి తప్పుతున్నాయన్నారు. తగిన సమయానికి పంట,పొలాలకు ఎరువులు యూరియా వెయ్యకపోగా రైతులు తీవ్ర నష్టాలతో పంట దిగుబడికి దూరం అవుతూ , భూమి లేని నిరుపేద రైతులకు కౌలు మీద పడే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైన వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,యూరియా అందించి అందుకోవాలి డిమాండ్ చేశారు. ఇప్పటికైన రైతుల బాధలు తీర్చుకుంటే ఉద్యమలు ఉద్రిక్తం అవ్వక తప్పదు అని హెచ్చరించారు.



## చల్లంగా చూడు పోచమ్మ తల్లి



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

గ్రేటర్ వరంగల్ నగరంలోని కీర్తి నగర్ గొర్రెకుంట ప్రాంతంలోని పోచమ్మ తల్లికి భక్తులు మొక్కలు చెల్లించుకున్నారు. బుధవారం ఉదయం వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఆయా ప్రాంతాల ప్రజలు భక్తిశ్రద్ధలతో పోచమ్మకు బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి పుష్పాలంకరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులు మముల్ని చల్లగా చూడు పోచమ్మ తల్లి అంటూ వేడుకున్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం-2 ను ఆకస్మిక తనిఖీ



**వేద న్యూస్, గంభీరావుపేట:**

రాజన్నసిరిసిల్లజిల్లా గంభీరావుపేట మండలంలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం-2 ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో అందించే ప్రజా ఆరోగ్య సేవలపై అడిగి తెలుసుకుంటూ, గర్భిణీ స్త్రీల నమోదు, వారికి అందించే టీకాలపై, చిన్నారి0-5 సంవత్సరాల పిల్లలకు అందించే టీకాలపై రికార్డులను పరిశీలించి, ఇంటింటి సర్వే ద్వారా గర్భిణీ స్త్రీల నమోదును టీకాలు వెయ్యకుండా ఉన్న పిల్లలను గుర్తించి, వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతను పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి సకాలంలో టీకాలు అందించాలని, జ్వరాల నివారణలో డ్రై డే నిర్వహించాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ సంపత్ కుమార్ మరియు ఇన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామకృష్ణ ,డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి. పాల్గొన్నారు.

## హక్కుల కోసం కొట్లాడకుంటే.. బానిసత్వాన్ని కోరుకున్నట్టే



**వేద న్యూస్, కాజీపేట :**

మనిషి తన హక్కుల కోసం కొట్లాడడం మరిచిపోయిన రోజు బానిసత్వం తనంతట అదే దరిచేరుతుందని పి ఆర్ టి యు తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షులు మన్నె చంద్రయ్య అన్నారు. హనుమకొండ జిల్లా కాజీపేట మండలం కడిపికొండ జడ్పీహెచ్ఎస్ క్రీడా ఉపాధ్యాయులు కందికొండ సదానందం పదవీ విరమణ సన్మాన సభలో ఆయన అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగి రిటర్మెంట్ జీవితం ప్రశాంతంగా గడిపే పరిస్థితి లేదన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం విరమణ పొందిన ఉపాధ్యాయులు ఏళ్ల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉందన్నారు. ఐదు డీఏలు పెండింగ్లో ఉండగా రెండు సంవత్సరాల పిఆర్సి ప్రయోజనాలు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. ప్రభుత్వం వేల కోట్ల బకాయిలు ఉద్యోగులకు బాకీ పడిందన్నారు. నెలకు 700 కోట్ల చొప్పున చెల్లిస్తామని క్యాబినెట్ తీర్మానం చేసినప్పటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. పెండింగ్లో ఉన్న డిఏలు 15 రోజులలో చెల్లిస్తామని, ఆరు నెలల్లో పిఆర్సి నివేదిక తెప్పించుకుని అమలు చేస్తామని ప్రభుత్వం మేనిఫెస్టో అంశంగా చేర్చినప్పటికీ, ఒక్క మొదటి తేదీన జీతాలు తప్ప ఏ ఒక్క హామీ నెరవేరలేదు అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని ఉపాధ్యాయుల ప్రయోజనాలు కాపాడి ప్రభుత్వ పాఠశాలలను బ్రతికించాలన్నారు. ఉద్యోగులు ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బులు, పదవి విరమణ బెనిఫిట్స్ విడుదల చేయడానికి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఉద్యోగుల జేఏసీ ప్రకటించిన 42 రోజుల కార్యాచరణకు పిఆర్టియు తెలంగాణ మద్దతు ఇస్తుందన్నారు. పదవి విరమణ పొందుతున్న సదానందం సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావరవి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మనోజ్ కుమార్, యుటిఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పెండం రాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానేరు జలాలకు పూజలు

- కుడి కాలువకు నీటి విడుదల
- ఎగువ మానేరు ప్రాజెక్ట్ లో రెండు టీఎంసీల నీరు



**వేద న్యూస్, గంభీరావుపేట:**

గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ పూర్తిగా నిండడంతో బుధవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి మానేరు జలాలకు పుష్పాలు సమర్పించి పూజలు నిర్వహించారు. ప్రాజెక్ట్ పూర్తి నీటి మట్టం 2 టీ.ఎం.సీ.లు కాగా, పూర్తిగా నిండింది. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ను కలెక్టర్, ఎస్పీ, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ తో కలిసి పరిశీలించారు. ప్రాజెక్ట్ కుడి కాలువ ద్వారా 50 క్యూసెక్కుల నీటిని కిందికి వదిలారు. అప్పర్ మానేరు ప్రాజెక్ట్ ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో తదితర వివరాలను నీటి పారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ లోకి ఎగువ నుంచి 9500 క్యూసెక్కుల నీరు వస్తుందని, అదే స్థాయిలో కిందికి వదులుతున్నామని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. నీటిపారుదల, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నీటి మట్టాన్నీ ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలను అప్రమత్తం చేస్తూ నీటిని వదలాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్, డీఈ నర్సింగం, డి.వి.హెచ్.ఓ. రవీందర్ రెడ్డి, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన సేవలు అందించాలి



**వేద న్యూస్,వరంగల్ టౌన్:**

గీసుకొండ మండలం కీర్తి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీలోని రక్త పరీక్షల గది, మందులు అందజేసే గది, ఇన్ పేషెంట్ వార్డ్, బెడ్స్, టాయిలెట్స్, వాక్సినేషన్ ను పరిశీలించారు. ప్రతిరోజూ హాస్పిటల్ కు ఎంత మంది రోగులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మందుల స్టోర్ రూమ్ లో స్టాక్ వివరాలను తనిఖీ చేసి మందుల గడువు తేదీలను పరిశీలించారు. పారాసెటమాల్ మందు అధికంగా ఉండడంపై ఫార్మసీ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అవసరం మేరకే మందుల ఇండెంట్ తెప్పియాలన్నారు. ప్రతి మందు ఈ ఔషధం ప్రకారమే రోగులకు అందించాలన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి మరింతగా పరిశుభ్రంగా ఉంచాలని, స్క్రాప్ ను వెంటనే తొలగించుటకు చేయుటకు చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలు పూర్తిస్థాయిలో అందించాలని తద్వారా ప్రజల్లో ప్రజా వైద్య సేవలపై నమ్మకం ఏర్పడుతుందని తెలిపారు. హాస్పిటల్ కు వచ్చే రోగులకు సీజనల్ వ్యాధుల పై అవగాహన కల్పించాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని సూచించారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డీఈఓ జ్ఞానేశ్వర్, మెడికల్ ఆఫీసర్ హుస్సేన్ తదితరులు ఉన్నారు.

## గణేష్ నవరాత్రులు శాంతి యుతంగా జరుపుకోవాలి



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో రాబోయే గణేష్ చతుర్థి మరియు మిలాద్ ఉన్ నబి పండగల నేపథ్యంలో అన్ని మతాల పెద్దలు, మండలంలోని ముఖ్యులు, మాజీ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, యువత ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ రాహుల్ రెడ్డి హాజరై, సమాజంలో శాంతి భద్రతలు కాపాడడంలో అందరూ సహకరించాలని, పండుగల సందర్భంగా శబ్ద కాలుష్యం, డీజే ల వినియోగం, అనుమతుల లేని ర్యాలీలపై జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అలాగే పండుగలు శాంతియుత వాతావరణంలో జరగాలని, ఎవ్వరూ మత భావోద్వేగాలకు భంగం కలిగించే చర్యలు చేయరాదని, పోలీసుల సూచనలకు సహకరించాలని సమావేశంలో పాల్గొన్న వారికి వివరించారు.

## గురువుకు శిష్యుల కన్నీటి వీడ్కోలు



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

అజ్ఞానమనే నిశీధిని..తన జ్ఞానంతో రూపుమాపి..జీవంలేని రాతిశిలలను శిల్పాలుగా మలచి..విద్యార్థుల భవిష్యత్తుకై బంగారు బాటలు వేసి.. దారి మరలిన జీవితాలను బెత్తంతో సరిచేసి..నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్ది..అవతార పురుషులకు సైతం అసమాన్య ధర్మాన్ని ప్రభోధించి..ఉన్నత లక్షాలను సాధించటానికి ప్రేరణ కలిగించి.. వృత్తికి న్యాయంచేసి శిష్యులను ప్రవృత్తిలో నిలిపిన కథానాయకుడు మా గురువు సుదర్శన్ చారి..మీరు మా మధ్యలో లేరని వార్త జీర్ణించుకోలేనిది. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము అంటూ 2005 బ్యాచ్ కి చెందిన పదవతరగతి శిష్యులు కన్నీటి వీడ్కోలు పలికారు.

## గోవిందాద్రి గోశాలలో శ్రావణమాస వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ స్టేషన్ రోడ్డు సమీపంలో గల గోవిందరాజుల గుట్ట దగ్గర ఉన్న గోవిందాద్రి గోశాలలో శ్రావణమాస వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం సంపూర్ణ భగవద్గీత పారాయణం పఠించారు. అనంతరం కుంకుమార్చన చేసి, గోమాతలను అలంకరించి పూజలు చేసి గోమాతలకు నైవేద్యాలు సమర్పించారు. మన హిందూ సంస్కృతి ప్రకారం పురాణాల నుంచి గోమాత ను దైవ సమానంగా పూజించడం ఆనవాయితీగా వస్తుందని , ప్రతి ఒక్కరూ గోమాతను పూజిస్తూ గోరక్షణ చర్యలు చేపట్టాలని సెలవిచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని , అర్చకుల ఆశీర్వచనాలు అందుకొని తీర్థప్రసాదాలు స్వీకరించడం జరింగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కిరాణా షాపులో దొంగతనం..ఒకరు అరెస్టు

**వేద న్యూస్, శాయంపేట:**

కిరాణా షాప్ లో షెటర్ కు వేసిన తాళం పగలగొట్టి నగదును చోరీ చేసిన ఘటన మైలారం గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై జక్కుల పరమేశ్వర్ కథనం ప్రకారం మైలారం గ్రామంలోని మూల రాజు కిరాణం షాపు షట్టర్ కు వేసిన తాళం పగలగొట్టి రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన ఆకారపు కుమారస్వామి అను వ్యక్తి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం షాప్ తాళం పగులగొట్టి గళ్ళ పెట్టెలోని రూ10,000 లు దొంగతనం చేయగా నిందితున్ని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారని శాయంపేట ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల పరమేష్ మాట్లాడుతూ మండల ప్రజలను దొంగల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.



# పాడి పశువులతో ఆర్థికంగా వృద్ధి చెందాలి

**వేద న్యూస్, గంభీరావుపేట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దేశాయిపల్లి గ్రామంలోని ప్రగతిభవన్ లో 17 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఒక్కరికి 2 చొప్పున మొత్తం 34 పాడి పశువులను కలెక్టర్ బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,ప్రస్తుతం పంపిణీ చేసే పశువులకు డెలివరి తర్వాత 12 నుంచి 15 లీటర్ల పాలు అందిస్తాయని, ఎస్సీ లబ్ధిదారులకు నేడు 2 పశువులను సబ్సిడీపై అందిస్తున్నామని, వీటిని వినియోగించుకుంటూ ఆర్థికంగా ప్రజలు ఎదగాలని, 2 పశువులను క్రమం పద్ధతిలో 10 పశువుల స్థాయికి పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు.పశువులకు సంబంధించి డైట్ చార్ట్ తెలుగు లో తయారు చేసి లబ్ధిదారులకు అందించాలని పశు వైద్యాధికారిని ఆదేశించారు. నేడు 17 మంది లబ్ధిదారులకు ఇక్కరికి 2 చొప్పున 34 పశువులు పంపిణీ చేస్తున్నామని భవిష్యత్తులో ప్రతి మండల స్థాయిలో ఇటువంటి కార్యక్రమంలో నిర్వహిస్తామని తెలిపారు. హర్యానా నుంచి వచ్చిన పశువులు స్థానికంగా అలవాటు పడడానికి వారం రోజులు సమయం పడుతుందని వెల్లడించారు.

సబ్సిడీతో పంపిణీ చేసిన పశువులను బయట అమ్మడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పశువుకు భీమా సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. పశువుల ద్వారా రోజూ 2000 రూపాయల వరకు ఆదాయం లభిస్తుందని అన్నారు. హర్యానా పశువులను తీసుకుని రావడంతో కృషి చేసిన వెటర్నరీ అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. వర్షాకాలంలో పచ్చి గడ్డి బాగా దొరుకుతుందని, వీటిని వినియో గించుకుని పశువులకు మంచి ఆహారం అందించాలన్నారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిన పేద కుటుంబాలకు పశువులు పంపిణీ చేస్తున్నామని అన్నారు.బర్రెలకు ఆరోగ్య పరంగా, బీమా, వైద్య సదుపా యాలు అందించేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వ డైరీలకు లబ్ధిదారులు పాలు పోయాలని ఆయన సూచించారు. పశువులను జాగ్ర త్తగా చూసుకోవాలని, లేగ దూడలకు పాలు కొంత వదిలి మిగిలినవి పిండుకోవాలని , లేగ దూడల పోషక లోపాలు రాకుండా చూసుకుంటే మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. రవీందర్ రెడ్డి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పశు వైద్యాధికారి అంజి రెడ్డి, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ముంగనూరు వాసుకి డాక్టరేట్ పట్టా

**వేద న్యూస్, హైదరాబాద్ :**

108 ఏళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ 84 వ శతోత్సవం సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ చెన్నప్ప ఆధ్వర్యంలో ఉస్మానియ టాలెంట్ మానేజ్మెంట్ అన్ ఎంపిరికల్ స్టడీ అఫ్ టాలెంట్ రేటెన్షన్ స్ట్రాటెజిస్ ఇన్ సెలెక్ట్ ఫార్మసిటికల్ కంపెనీస్ ఇన్ తెలంగాణ" అనే పరిశోధన గ్రంథం సమర్పించినందుకు డాక్టరేట్ పట్టాను ఉస్మానియా యూనివర్సిటీ లోని ఠాగూర్ ఆడిటోరియంలో ముంగనూరు వాసి ఇటికాల రాఘవ చైతన్యకు డాక్టర్ పట్టా లభించింది. ఈ మేరకు యూనివర్సిటీ చాన్సలర్ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) చైర్మన్ వి.నారాయణన్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొగలారం చేతుల మీదగా డాక్టరేట్ పట్టా పొందారు. దీంతో రాఘవ చైతన్య కు సామల సంతోష్ రెడ్డి అయ్యప్ప రెడ్డి దీక్షిత్ రెడ్డి పూర్వ విద్యార్థులు మిత్రులు ఈ సందర్భంగా ఆయనను అభినందించారు.

# నిబంధనలకు విరుద్ధంగా డీజే లు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పరిధిలోని డి.జే యజమనులతో వేముల వాడ రూరల్ సీ ఐ శ్రీనివాస్, సమావేశం నిర్వహించి వారికి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీ ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా డి.జే లు నిర్వహించిన ,యాంప్లిఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని, గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద కానీ,శోభయాత్రలో కానీ డీజేలు కానీ యాంప్లి ఫైయర్ తో బాక్స్ లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలిగించిన డి.జే యజమానులతో పాటుగా నిర్వహకులపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరి ంచారు.గణేష్ మండపాల వద్ద పోలీస్ అధికారుల అనుమతితో చిన్న స్పీకర్లు మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని అదికూడా రాత్రి 10 గంటల వరకు మాత్రమే అని,అధిక శబ్దాలు చేసే డి.జే ల వలన చిన్న పిల్లలు,విద్యార్థుల చదువుకు,వృద్ధులు ఆరోగ్యనికి ఇబ్బంది కలుగుతుంది అని ప్రజలు శాంతి యుత వాతావరణం లో భక్తి శ్రద్దలతో వినాయక చవితి జరుపుకోవాలి సిఐ శ్రీనివాస్ తెలిపారు.

# మృతుడి కుటుంబ సభ్యులకు బిజెపి నాయకుల పరామర్శ

**వేద న్యూస్, శాయంపేట:**



శాయంపేట మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బిజెపి బూత్ అధ్యక్షుడు కన్నబోయిన రమేష్ తండ్రి కన్నెబోయిన సారయ్య ఇటీవల మృతి చెందాడు విషయం తెలుసుకున్న జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నీశీధర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి బుధవారం మృతుడి ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి వెంట రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి ,జిల్లా ప్రధాన కార్యదర్శి తాటికొండ రవి కిరణ్ గౌడ్, చదువు రామచంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ వల్లే నేను మంత్రి స్థాయికి ఎదిగా

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**



మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నాడు ఆయన హయాంలో స్థానిక సంస్థల్లో ఇచ్చిన రిజర్వేషన్ల వ్లలనే తాను ఈనాడు మంత్రి స్థాయికి ఎదిగానని..రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయన ఇచ్చిన రిజర్వేషన్ వల్లనే తాను లీడర్ గా నిలిచానని అన్నారు. బుధవారం రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం సెంటర్లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ అని ఆయన ఈ దేశ సమగ్రతను కాపాడేందుకు ఆయన ప్రాణాలర్పించారని మంత్రి కొండా సురేఖ కొనియాడారు. దేశంలో పారదర్శక పరిపాలన అందించడానికి సాంకేతికతను జోడించాలని ఆనాడు రాజీవ్ గాంధీ ఆలోచన చేశారని పేర్కొన్నారు. 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కును కల్పించి దేశ భవిష్యత్ ను నిర్ణయించే అవకాశం కల్పించారన్నారు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు కల్పించిన దార్శనికుడన్నారు. కంప్యూటరును దేశానికి పరిచయం చేసిన మహనీయుడన్నారు. టెలికాం రంగంతో దేశంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారన్నారు. రాజీవ్ స్ఫూర్తితో ఆనాడు హైదరాబాద్ లో హైటెక్ సిటీకి పునాది పడిందన్నారు. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణను ఆర్థికంగా,సామాజికంగా తమ నాయకుడు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ముందుకు తీసుకెళుతున్నమన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ లాంటి సామాజిక సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. రాజీవ్ గాంధీని దేశ యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

**వేద న్యూస్ ,సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం సూర్యాపేట మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయి సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలలో పాలన గాడి తప్పిందన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో ప్రజా సమస్యలు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్రం నుండి రావలసిన నిధులు రాకపోవడంతో గ్రామపంచాయతీలు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. గ్రామపంచాయతీలలో నిధులు లేకపోవడంతో పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించగా పోవటం మూలంగా ప్రజలు అంటువ్యాధులు, విష జ్వరాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 55 శాతం గా ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని అసెంబ్లీ తీర్మానం చేసి గవర్నర్, రాష్ట్ర పతులకు పంపిన ఆమోదం తెలప లేదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి అమలు చేసే విధంగా చొరవ చూపాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 21 నుండి 31 వరకు గ్రామాలలో సర్వేలు నిర్వహించి, సెప్టెంబర్ 1 నుండి 10 వరకు గ్రామ పంచాయతీలు, మండల కార్యాలయాల ముందు ధర్నాలునిర్వహిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 22న వేలాది మందితో ప్రజా సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ ముట్టడి చేస్తామన్నారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, కొప్పుల రజిత, సిపిఎం మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, సిపిఎం మండల కమిటీ సభ్యులు పొదిల అంజయ్య, జలగం సత్తయ్య, రెడ్డి మోహన్ రెడ్డి,మామిడి సాగర్,మారపాక మట్టయ్య,పాముల కృష్ణ పాల్గొన్నారు.

# సమయానుకూలంగా బస్సులు నడపాలి

**వేద న్యూస్, వీర్నపల్లి :**

గ్రామీణ ప్రాంతాల నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల కేంద్రంలో బుధవారం రెండు గంటల పాటు మర్రిమడ్ల - ఎల్లారెడ్డిపేట్ వెళ్లె ప్రధాన రహదారిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఉదయం వేళ బస్సులను నడపకపోవడం వల్ల మండల కేంద్రంలో విద్యనభ్యసించే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి పాఠశాలలకు చేరుకోలేక పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై రాజన్న సిరిసిల్ల ఆర్టీసీ డిపో మేనేజర్‌కు అనేక వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని పాఠశాలల వేళలకు అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.

# రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**వేద న్యూస్,శాయంపేట:**



భారతదేశ యువత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ని స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బుధవారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు. ఐటీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. విప్లవాత్మకమైన చైతన్యానికి కారణం రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఇండియా ప్రపంచంతో పోటీ పడుతుందని గుర్తించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. టెక్నాలజీ మాత్రమే కాకుండా సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తి రాజీవ్ గాంధీ అని వెల్లడించారు. మహిళలకు ప్రాధాన్యం ఉండాలని మహిళా సాధికారతకు అడుగులు వేసిన గొప్ప వ్యక్తి అని గుర్తుకు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి , బాసని మార్కండేయ, ఏరుకొండ శంకర్, మోతే వెంకన్న, గోపాల్ రెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073